



# ఘనంగా సెమీ క్రిస్మస్ సంబరాలు

- తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును
- ముఖ్య అతిథులుగా సేవకులు క్రిస్టఫర్ గౌడ్
- సేవకుల కుటుంబానికి క్రిస్మస్ కానుక పంపిణీ

**ఖమ్మం,డిసెంబర్ 9(నేటి ప్రస్థానం) :** తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనే యేసు అని సేవకులు తోలుపునూరి క్రిస్టఫర్ గౌడ్ అన్నారు. ఖమ్మం జిల్లా రెబ్బవరం పట్టణ పరిధిలోని ప్రభు యేసు ప్రార్థన మందిరంలో,ఎన్.టి.ఆర్ జిల్లా వత్సవాయి గ్రామంలో,మధిర మండల పరిధిలోని సేవకుల ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు కన్నుల పండుగగా జరుపుకున్నారు.పలు ప్రాంతాలలో జీవము గల దేవుని పరిచర్యకు హైదరాబాద్ నుండి ముఖ్యఅతిథిగా హాజరైన సేవకులు తోలుపునూరి క్రిస్టఫర్ గౌడ్ ను అక్కడి సేవకులు పువ్వులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా క్రిష్టఫర్ మాట్లాడుతూ..ప్రభువైన యేసుక్రీస్తు మన జీవితంలో చేసిన అద్భుతమైన కార్యాలను తలంచుకొని ఆయన మార్గంలో జీవించి, మంచి సాక్షిగా పేరు తెచ్చుకొని,దేవుని ఘనపరచాలని కోరారు. అంతేకాకుండా ఈ లోకంలో ప్రతి విశ్వాసికి ఉండవలసిన ముఖ్య లక్ష్యం..మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని,అనే లేఖన భాగాన్ని నిత్యము ధ్యానించి అంత్య దినాలలో మన విశ్వాసాన్ని కాపాడుకోవాలని పాస్టర్లకు సూచించారు. దేవుని పరిచర్య గొప్పది. ఆయన సేవను నమ్మకంగను..పూర్ణ మనస్సుతో పూర్ణ ఆత్మతో,పూర్ణ శక్తితో సర్వశక్తి గల దేవుని సేవించాలని పాస్టర్ల ను క్రిస్టఫర్ గౌడ్ వినియంతో కోరారు.అనంతరం క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సేవకుల కుటుంబాలకు క్రిస్మస్ కానుకగా నూతన వస్త్రములను పంపిణీ చేశారు.అనంతరం ఆధ్యాత్మిక క్రైస్తవ పుస్తకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రాంక్లిన్,కిషోర్ కుమార్, తిమోతి,షీల డోరతి సమ్యేల్ బాబు, బాబురావు,జీవరత్నం, దయాకర్,ఏసుపాదం, సమర్పణరావు, వీరబాబు,ఖాదర్ సాహెబ్,వెంకటేశ్వర్లు, ప్రకాష్ రావు,జోసఫ్, యే-సురత్నం,సురేష్ బాబు,జాషువా,జాన్ పీటర్,ఆనందరావు,యే సునాదం,విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





